

# మనం

చిత్తూరు | తిరుపతి

4 పేజీలు

బుధవారం 16, జులై 2025




# స్విమ్మింగ్ పూల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్, కమిషనర్






నగరపాలక సంస్థ పరిధిలోని వినాయకసాగర్ లో 3.30 కోట్ల రూపాయలతో నిర్మించిన స్విమ్మింగ్ పూల్ ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కలెక్టర్ వెంకటేశ్వర్, కమిషనర్ మౌర్య, ట్రైనీ కలెక్టర్ రఘువంశీ, డిప్యూటీ మేయర్ ఆర్.సి. మునికృష్ణ మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2021లో స్మార్ట్ సిటీ మిషన్ లో భాగంగా స్విమ్మింగ్ పూల్ నిర్మాణంతో పాటు 17.95 లక్షలతో టాయిలెట్స్ ను నిర్మించగా అవి మంగళవారం నుంచి అందుబాటులోకి వచ్చాయని అన్నారు. వాకర్స్ కోసం ఆప్కాస్ సంస్థ రెండు వేల లీటర్ల సామర్థ్యంతో ఆర్వో ప్లాంటను ప్రారంభించామని అన్నారు. వినాయక సాగర్ ను సర్వాంగసుందరంగా తయారు చేస్తామని అన్నారు. తిరుపతిని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనాయకులు నారా లోకేష్ లు కట్టుబడి ఉన్నారని ఆయన చెప్పారు. కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ వినాయకసాగర్ లో అధునాతనంగా నిర్మించిన స్విమ్మింగ్ పూల్ తిరుపతి వాసులకు అందుబాటులోకి తెచ్చామని అన్నారు. చిల్డ్రన్, అడల్ట్ పూల్ ఏరియాలు వేరు వేరుగా ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. 25 కి 21మీటర్ల పొడవు, ఆరు అడుగుల లోతు నుంచి 15 అడుగుల లోతుతో అధునాతన ఫిల్టరేషన్ తో స్విమ్మింగ్ పూల్ నిర్మించినట్లు ఆయన తెలిపారు. 20 రోజుల్లో స్విమ్మింగ్ పూల్ నిర్వహణ టెండర్ పిలవడంతో పాటు ప్రొఫెసనల్ కోచ్ ల ఎంపిక ప్రక్రియ పూర్తి చేస్తామని ఆయన చెప్పారు. వినాయకసాగర్ లో రోజు రెండు వేల మంది వాకర్స్ వాకింగ్ వస్తారని వారి దాహార్తి తీర్చేందుకు ఆర్వో ప్లాంట్ ను ప్రారంభించినట్లు ఆయన చెప్పారు. మరో ఇరవై రోజుల్లో గ్లో గార్డన్ ప్రార్భించనున్నామని తెలిపారు. నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ స్మార్ట్ సిటీ నిధులతో నగరంలో అనేక అభివృద్ధి పనులు చేయడం జరిగిందని అన్నారు. అందులో భాగంగా వినాయక సాగర్ కూడా సుందరంగా తీర్చి దిద్దామని అన్నారు. స్విమ్మింగ్ పూల్ కూడా ఏర్పాటు చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అధునాతనంగా ఈ స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నారాయణ, రాధా రెడ్డి, అనిల్ కుమార్, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, స్మార్ట్ సిటీ జి.ఎం. చంద్రమౌళి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, ఈ.ఈ.రవి, అధికారులు, ప్రజా ప్రతినిధులు, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



## బాలుర గురుకులంలో ఏడుగురు విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ

సత్యవేడు, జులై 15.జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో చదువుకుంటున్న ఏడుగురు విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలనుపంపిణీచేశారు.మంగళవారం పాఠశాల ప్రాంగణంలో దాసుకుప్పం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ క్రిస్టల్ దాస్ అధ్యక్షతన జరిగిన ఒక కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు సత్యనారాయణ విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. రాష్ట్రీయ బాల కిషోర్ కార్యక్రమంలో భాగంగా ఇటీవల పాఠశాలలో విద్యార్థులకు వైద్య బృందం కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ నేపథ్యంలో ఏడుగురు విద్యార్థులకు దృష్టి లోపం ఉన్నట్టు గుర్తించారు. తిరుపతి డాక్టర్లు ప్రత్యూష,ప్రసాద్, గుణశేఖర్ తదితరుల బృందం తన సొంత నిధులను వెచ్చించి విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలను అందించినట్టు ఈ సందర్భంగా దాసుకుప్పం పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ క్రిస్టల్దాస్పేర్కొన్నారు.ఉచితంగా కంటి అద్దాలు అందుకున్న వారిలో విద్యార్థులు శశాంక్ శివ,రాజకుమార్,రాజా వినమ్,ఏ.విష్ణువర్ధన్, సంతోష్,అన్నారపు చరణ్, జి.విష్ణువర్ధన్ ఉన్నారు. కార్యక్రమంలో దాసుకుప్పం పిఎస్సి ఎంపిహెచ్ఈ ఓ సుబ్రహ్మణ్యం,ఎంఈఓ టు ఉష,టీచరు దీప సద్గుణం,మీరమ్మ, బుజ్జమ్మ,పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాలోని రైతులకు పంటల బీమా అవగాహన కల్పించాలి

**పంటల భీమ పథకం గోడ పత్రికను ఆవిష్కరించిన జిల్లా జాయింట్ కలెక్టర్**





తిరుపతి కలెక్టరేట్, జూలై 15 (మనం న్యూస్) ఖరీఫ్ 2025-26 సంవత్సరమునకు గాను రైతులు స్వచ్ఛందంగా పంటల బీమా కొరకు నమోదు చేసుకోవచ్చునని, రైతులందరికీ అవగాహన కల్పించాలని జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు వ్యవసాయ శాఖ ఉద్యాన శాఖ అధికారులతో పంటల బీమా పథకంపై డిఎల్ఎంసి కమిటీ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రతి రైతు ఈ పంటల భీమ పథకాలను సద్వినియోగం చేసుకొనేలా అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. ఖరీఫ్ సీజన్ 2025 కు ప్రధానమంత్రి ఫషల్ భీమా యోజన దిగుబడి ఆధారంగా తిరుపతి జిల్లాలో ఈ పథకం క్రింద రెండు పంటలు ఖరీఫ్ కాలానికి నోటిఫై చేయబడినవి వరి, సజ్జ పంటలు అని తెలియజేసారు. నమోదు చేసుకోవడానికి: ఆధార్ కార్డ్ కాపీ, యజమాని భూమి పత్రాలు, కౌలు రైతులు ఐతే సిసిఆర్సి పత్రం, రైతు డిక్లరేషన్ లేదా పంట వేసినట్టు ధ్రువీకరణ పత్రం -రైతు సేవా కేంద్రం నందు, వ్యవసాయ సిబ్బంది జారీ చేయుదురు. ఇ-పంట నందు నమోదు చేసుకొన్న పత్రం, మొబైల్ నెంబర్, రైతు సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్ మొదటి పేజీ కాపీలను అప్లోడ్ చేయాల్సి ఉంటుందని అన్నారు. పై వివరాలు గమనించి, రైతులు త్వరగా పంట భీమా కొరకు గడువు లోపల నమోదు చేసుకోవాలని, ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వ్యవసాయ శాఖ,ఉద్యానశాఖ అధికారులతో కలిసి పంటల భీమ పథకం గోడ పత్రికను జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ ఆవిష్కరి0చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్, ఉద్యాన శాఖ అధికారి దశరద రామిరెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ గుంటూరు రవికుమార్, ఇన్సూరెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీ తిరుచానూరు గ్రామ కమిటీ అధ్యక్షులుగా నల్లముత్తు ఇంద్రారెడ్డి

తిరుచానూరు, జూలై 15 (మనం న్యూస్) భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తిరుపతి రూరల్ మండలం, తిరుచానూరు పంచాయతీలో నూతన నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. బిజెపి కమిటీ ఎన్నికకు టీటీడీ బోర్డు మెంబర్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. తిరుచానూరు బిజెపి మాజీ ఆధ్యక్షుడు ఎన్.విజయ్ కుమార్ అధ్యక్షులుగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా యడవల్లి వెంకటశుభకర్ ను ఎన్నుకోగా, తిరుచానూరు గ్రామ కమిటీ అధ్యక్షునిగా నల్లముత్తు ఇంద్రారెడ్డిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ తను నమ్మి బాధ్యతను అప్పగించిన భాను ప్రకాష్ రెడ్డికి, విజయ్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. బిజెపి పార్టీ ఎదుగుదలకు తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరునామలి రూపేష్ బాబు, చైతన్యరెడ్డి, శంకర్ రెడ్డి, నాగరాజు రెడ్డి, ఎల్ ప్రసాద్, జ్యోతి, ఎస్ విజయ్ కుమార్, ఎం లోకనాథం, వి.వెంకటేష్ , ఎన్ లక్ష్మీ పద్మావతి, సి బాలాజీ, ఎస్ శంకర్ కుమార్ , అంజలి, టిఎం పలని తిరుపతి రూరల్ మండలంలోని బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో

# భక్తులతో కలిసి అన్న ప్రసాదం స్వీకరించిన టీటీడీ ఛైర్మన్



తిరుమల, జూలై 15,మనం న్యూస్:తిరుమల తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో మంగళవారం రాత్రి టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు బోర్డు సభ్యులతో పాటు భక్తులతో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా పలువురు భక్తులు ఛైర్మన్‌తో మాట్లాడుతూ అన్నప్రసాదంలో అందిస్తున్న అన్నం చాలా మృదువుగా, వంటకాలు రుచికరంగా ఉన్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా రాత్రి భోజనంలో వడను వడ్డించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఛైర్మన్‌కు ధన్యవాదాలు తెలిపారు.అన్నప్రసాద వితరణ వ్యవస్థపై సంతృప్తి వ్యక్తం చేసిన ఛైర్మన్, భక్తుల నుండి ఎలాంటి ఫిర్యాదులు లేకుండా, ఎల్లప్పుడూ రుచికరమైన అన్నప్రసాదాన్ని అందించేలా నిరంతరం పరిశుభ్రతతో కూడిన వంటకాలను సిద్ధం చేసి అందించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.టీటీడీ బోర్డు సభ్యులు శ్రీమతి పనబాక లక్ష్మీ, జంగా కృష్ణమూర్తి, శాంతా రామ్, నరేష్ కుమార్, శ్రీమతి జానకీ దేవిలు కూడా ఛైర్మన్ తో పాటు భక్తులతో కలిసి అన్న ప్రసాదం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో అన్న ప్రసాదం డిప్యూటీ ఈవో రాజేంద్రకుమార్ కూడా ఉన్నారు.

## విద్యుత్ రంగాన్ని ఐదేళ్ల వైసీపీ పాలనలో భ్రష్టు పట్టించింది

**రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు**



శాంతిపురం మండలం జూలై 15 మనం న్యూస్: గత ఐదేళ్ల వైసీపీ పాలనలో విద్యుత్ రంగాన్ని భ్రష్టు పట్టించారని మాజీ శాసనమండలి సభ్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి, మాజీ టీటీడీ బోర్డు మెంబర్ గౌనివారి శ్రీనివాసులు మంగళవారం నిర్వహించిన విలేకరులతో సమావేశం లో అన్నారు. భవిష్యత్తులో విద్యుత్ ఛార్జీలను పెంచే ప్రసక్తి లేదని రాష్ట్ర ఇంధన మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారని గుర్తు చేశారు. విద్యుత్ వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం సర్వనాశనం చేసిందన్నారు. గత ఐదేళ్ల పాలనలో విద్యుత్ శాఖపై వైసీపీ ప్రభుత్వం రూ. 1.3 లక్షల కోట్లకుపైగా భారాన్ని మోపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2014లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత సోలార్ ఎనర్జీ 7 వేల మెగావాట్లు ఉత్పత్తి చేసినట్లు పేర్కొన్నారు. అయితే ఐదేళ్లు అధికారంలో ఉన్న జగన్‌రెడ్డి ప్రభుత్వం ఒక్క మెగావాట్ విద్యుత్తు కూడా ఉత్పత్తి చేయలేదని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తుందని, రాయలసీమ ప్రాంతం గ్రీన్‌ఎనర్జీకి అనువైన ప్రదేశమని తెలిపారు. రాయలసీమలో గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులను తీసుకువచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.రాయల సీమలో పెట్టుబడులు రావడం కారణంగా యువతకు పెద్దఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పన జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రజలందరూ పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకాలను వినియోగించుకోవాలని కోరారు.సబ్‌స్టేషన్ల నిర్మాణం, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, రైతులకు ట్రాన్స్‌ఫార్మర్ల పంపిణీ, గ్రామీణ ప్రాంతాల్లో లో-ఓల్టేజీ సమస్యలు లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ ఉందన్నారు. రైతాంగానికి పగటిపూటనే 9 గంటలపాటు నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామని,గృహాలకు, పరిశ్రమలకు 24 గంటల విద్యుత సరఫరా చేస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యుత్ రంగంపై ప్రత్యేక దృష్టి అన్నారు.

# ఫోరం ఫర్ ఆర్టీఐ రాష్ట్ర సదస్సు ,నరసరావు పేటలో ఘనంగా నిర్వహణ





ప్రెస్ న్యూస్ తిరుపతి : ఫోరం ఫర్ ఆర్టీఐ జాతీయ అధ్యక్షులు అమరావతి కి చెందిన ప్రత్తిపాటి.చంద్ర మోహన్ , నరసరావు పేట ఏం ఎల్ ఏ సి.హెచ్.అరవింద్ బాబు విశిష్ట అతిథిలు గా, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ పల్నాడుజిల్లా కు చెందిన మట్టా.ప్రసాద్ సభా అధ్యక్షులుగా,రాయలసీమ కు చెందిన నేషనల్ జాయింట్ సెక్రటరీ కుప్పాల.అజయ్ ప్రసన్న కుమార్ గౌరవ అతిథిగా నరసరావు పేట లో ఆదివారం జరిగిన రాష్ట్ర సదస్సుకు పలు జిల్లాల నుంచి వచ్చిన ఎఫ్ ఆర్ టి ఐ నాయకత్వాలు,ఆర్ టి ఐ అవేర్నెస్ కార్యకర్తలు,అభిమానులతో ఇస్సప్పాలెం ,మహంకాళి దేవస్థానప్రాంగణంలో, వాసవి ఆర్యవైశ్య కళ్యాణ్ మండపంలో సమావేశం ఘనంగా నిర్వహించటం జరిగింది.ఈ కార్యక్రమానికి వివిధ పార్టీ ల జిల్లా అధ్యక్షులు సత్య నారాయణ, కుమార్, రామకృష్ణ,మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శ్రీనివాసరావు, విద్యా వేత్త.శేషగిరి రావు,వివిధ రంగాల నిపుణులు కూడా విశిష్ట అతిథిలుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రముఖ విద్యా ప్రదాత,రెడ్ క్రాస్ సంస్థ సీనియర్ సభ్యులు,సామాజిక వేత్త, ఐన బత్తుల.మురళీ ను ఎఫ్ ఆర్ టి ఐ రాష్ట్ర సలహాదారుగా సభా వేదికగా ప్రకటించటం, ఎఫ్ ఆర్ టి ఐ జాతీయ శాఖ సహాయ కార్యదర్శి అజయ్ ప్రసన్న ,వారి తో ప్రమాణ స్వీకారోత్సవం ఘావించటం జరిగింది.ఈ సందర్భంగా ఎఫ్ ఆర్ టీ ఐ అన్ని శాఖల నాయకత్వాలు, ఆర్య వైశ్య వాసవి మండపం కమిటీ సభ్యులు,లోకల్ ఏం ఎల్ ఎ గారు,సభకు విచ్చేసిన విశిష్ట అతిథిలు అందరి చేతుల మీదుగా బత్తుల.మురళీని ఘనంగా సత్క రించారు.ఈ సభలో మేధావులు,వక్తలు ఆర్ టి ఐ, లోకాయుక్త, హ్యూమన్ రైట్స్ మీద కార్యకర్తలకు, పెద్ద సంఖ్యలో పాల్గొన్న సామాన్య ప్రజలు ను,మహిళా మూర్తులు, యువత ను ఉద్దేశించి అవగాహన కార్యక్రమంనిర్వహించారు.ఈ సభావేదికగానే,ఫోరం ఫర్ ఆర్టీఐ తరపున నేషనల్ బెస్ట్ సోషల్ వర్కర్ అవార్డ్ ను తిరుపతి జిల్లా కు చెందిన సీనియర్ మ్యాథ్స్ లెక్చరర్ కుప్పాల.అజయ్ ప్రసన్న కుమార్ కు,జాతీయ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, లోకల్ %మీాా% ,ఎఫ్ ఆర్ టి ఐ రాష్ట సలహాదారు బత్తుల.మురళీ మరియు సభా వేదికను అలంకరించిన విశిష్ట అతిథిలు, వివిధ నాయకత్వాలు చేతుల మీదుగా షీల్డ్ ను ప్రదానం చేసి అభినందించడం జరిగింది. జిల్లా బెస్ట్ ప్రెసిడెంట్ గా, కర్నూలు కు చెందిన వై.ఎల్లప్పకు షీల్డ్ అందించి సన్మానించడం జరిగింది. ఈ సభలో ఎఫ్ ఆర్ టి ఐ ఫౌండర్ కంవేషనల్ ప్రెసిడెంట్ పి.చంద్ర మోహన్ ను, జాతీయ ఉపాధ్యక్షులు ఏం.ప్రసాద్ ను, జాతీయ, రాష్ట్ర శాఖ ల నాయకత్వాలు విక్టర్ పాల్ ను, యేసుదాసు ను, రమణ ను,డాక్టర్ అశోక్ ను,రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ అనిత ను, మహిళా నాయకత్వాలు ఝాన్సీ, గౌరీ పూర్ణిమ, చానా,వాణి ,లక్ష్మీ, అమృత మొదలైన వారిని,బహుజన టైమ్స్ పేపర్, న్యూస్ చానల్స్ ఏండి, ఎడిటర్ దుర్గా ప్రసాద్ ను, ఛాన్విక జ్యోతి న్యూస్ పేపర్ ఎడిటర్ ఉదయ్ కుమార్ ను, ఎఫ్ ఆర్ ఎఫ్ ఆర్ టి ఐ వివిధ జిల్లాల ప్రముఖ లీడర్షిప్స్, నిబద్ధత గల ఆక్టివ్ మెంబెర్స్ కు, %మీాా% అరవింద్ బాబు, బత్తుల.మురళీ, కమిటీ సభ్యులు,వేదికను అలంకరించిన అతిథులు చేతుల మీదుగా,షీల్డ్ ప్రెసెంట్ చేసి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా చేరిన పలువురు ఆక్టివ్ మెంబెర్స్ అందరికీ ఐడి కార్డు లు అందచేయటం జరిగింది.ప్రజా సమస్యలు, ఎఫ్ ఆర్ టి ఐ విధి విధానాల మీద ఆక్టివ్ గా లేని కొన్ని జిల్లాల వారి స్థానంలో నూతన అధ్యక్షులను,కార్యదర్శులను,ఉపాధ్యక్షులు ను ప్రకటించటం జరిగింది.పురుషులతో పాటు, మహిళా ఆక్టివ్ సభ్యులు, కమిటీ మెంబెర్స్ ఎక్కువ సంఖ్యలో పాల్గొనటం విశేషం.భోజన విరామం అనంతరం ఫోరం ఫర్ ఆర్ టి ఐ జాతీయ,రాష్ట్ర, జిల్లా, మండల ,పట్టణ నాయకత్వాలు,ముఖ్య ఆక్టివ్ మెంబెర్స్ తో అంతర్గత సమావేశం నిర్వహించి, చివరగా ఓట్ ఆఫ్ థాంక్స్ తో రాష్ట్ర సదస్సును దిగ్విజయంగా ముగించారు.

**బాబు పాలనలో రాజ్యం.. సుభోజ్యం... సుభీక్షం..!**

# "సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్.."

**"ఇంటింటికి వెళ్ళి ఏడాది పాలన, సూపర్ సిక్స్ పధకాల అమలును ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే.."**

**"సంక్షేమాన్ని, ప్రగతిని ప్రజలకు అందించాలనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది : పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్.."**



బంగారుపాలెం జూలై 15 మనం న్యూస్: సంక్షేమం, ప్రగతి ప్రజలకు అందించాలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారు అన్నారు. మంగళవారం బంగారుపాలెం మండలం, కాటప్పగారిపల్లె, బోడబండ్ల, 170 గొల్లపల్లె, తుంభాయనపల్లె, సెట్టేరి, నల్లంగాడు పంచాయతీల పరిధిలోని గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో "పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ శ్రీ కలికిరి మురళీమోహన్ గారు" పాల్గొన్నారు అంతకుముందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ఎమ్మెల్యే మురళీమోహన్ గారికి బంగారుపాళ్యం మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి సుపరిపాలలో తోలి అడుగు కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను పంచుతూ ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ముందుకు సాగారు. అనంతరం గ్రామంలో ప్రజలతో సమావేశమైన ఆయన స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలు అక్కడికక్కడే పరిష్కరిస్తే... మరికొన్నిటిని తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా పింఛన్, సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అంటూ ప్రజలను తీశారు. ఈ సందర్భంగా పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, వైసీపి ప్రభుత్వం పాలనకు, కూటమి ప్రభుత్వం పాలనకు ప్రజకు వ్యతాసం చెబుతూ.."ఇది ఓ మంచి ప్రభుత్వం అంటూ ఆశీస్సులు అందిస్తూ, ఆప్యాయంగా పలకరించి కూటమి ప్రభుత్వంలో ఎలాంటి పక్షపాతం చూపకుండా సాగుతున్న పాలనపై ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, పూతలపట్టు నియోజకవర్గం పరిశీలకులు బొమ్మన శ్రీధర్, గంధరనెల్లూరు నియోజకవర్గం పరిశీలకులు ఎన్.పి.జయప్రకాష్ నాయుడు, బంగారుపాళ్యం మండల అధ్యక్షులు ఎన్.పి.ధరణీ నాయుడు, బంగారుపాళ్యం మార్కెట్ కమిటీ ఛైర్మన్ భాస్కర్ నాయుడు, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఎన్.పి.జయచంద్ర నాయుడు, చిత్తూరు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కోక ప్రకాష్ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి జనార్ధన్ మరియు మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# బాబు పాలనలో రాజ్యం.. సుభోజ్యం... సుభీక్షం..!

**ఏడాది పాలనలో....ఎమ్మెల్యే పులివర్తి నానికి మద్దతుగా నిలిచిన పల్లెసీమలు**

**మీ భవిష్యత్తు కోసం మరింత బాధ్యత గా పని చేస్తా... ఎమ్మెల్యే పులివర్తి నాని**



చిన్నగొట్టిగల్లు జూలై 15 మనం న్యూస్ న్యూస్: అవ్వా... తాత....మీకు పింఛన్లు అందుతున్నాయా?..... మొన్ననే సామి తీసుకునింది... నాలుగు వేలు రూపాయలు.!....అంటున్న వృద్ధులు! తమ్ముడు... బాబు.... డి.యస్సి పరీక్షలు రాశారా ?.... అన్న బాగా రాశాము. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నా... బల్లో పాఠాలు చెప్పే ఐయ్యవారు కావాలని...... ఈసారి నారా చంద్రబాబు నాయుడు పుణ్యమా అని ఆయన అమలు చేస్తున్న డిఎస్సి పరీక్షలతో నా కల నెరవేరబోతున్నదన్నా ....ఐయ్యోరు కావడం గ్యారంటీ అన్నా.....అంటూ ఓ నిరుద్యోగి .... అక్కా.... ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న గ్యాస్ సిలిండర్ సబ్సిడీని తీసుకుంటున్నారా?...ఓ... ఇట్టా గ్యాస్ తీసుకోవడం... అట్టా సబ్సిడీ డబ్బులు మా అకౌంట్లో పడిపోతున్నాయన్నా..!.. అక్కా... మీ ఇంట్లో ఉన్న ఒక్కొక్క పిల్లోడికి చంద్రబాబు నాయుడు ఇస్తున్న తల్లికి వందనం పథకం తో 13000 రూపాయలు డబ్బోచ్చిందా?... దండం దండం స్వామి మీ పార్టీ పుణ్యాన లచ్చనంగా పిల్లోళ్ల చదువుల ఖర్చులకు సరిపోతా ఉంది..ఇబ్బందే లేదన్నా ... అంటూ మహిళా తల్లులు...... అన్నా...యాడికె ల్లింటివి ? సేద్యం కాడికి పోయింటి స్వామి... పాల ఆవులను తీసుకొని షెడ్ కాడ కట్టేసి వస్తి.....మిమ్ముల్ని ఆవులకు షెడ్ అడిగితే... కట్టమన్నావు .. ఆవులకు చోటు దొరికిందన్న...మినిగోకులంతో... ఎమ్మెల్యే అన్నకు మా ఇంట్లోవాళ్ళు దండం... దండం అని చెప్పమన్నారు అన్నా.. పర్లేదలే తమ్ముడు... మి మంచి కోసమే కదా ఇన్ని చేసేది.....తారు రోడ్డు ఉపయోగం ఎలా ఉంది అన్నల్లూ.... అన్నా మీరు వేసిన తారు రోడ్డు తో మా ఇంట్లో పిల్లలు కూడా బండ్లు వేసుకొనే సగ్రమని వచ్చేస్తున్నారన్న... ఈ రోడ్డు కు మోచమే లేదనుకున్నాం. దేవుడు లా వచ్చి యల్లమంద రోడ్డును బంగారం చేసేసావు....నీ దయ వల్ల చిన్న చిన్న పల్లెలన్ని పట్టణానికి వెళ్లి వ్యాపారం చేసుకొంటున్నాం.నీ పుణ్యమే పుణ్యం స్వామి.... అంటూ ఆ ఊరు గ్రామస్తులు ఆనందాలు వ్యక్తం చేయడం ఏడాది సూపరిపాలనకు మద్దతుగా నిలుస్తుండడం ఎమ్మెల్యే పులివర్తి నానికి ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలికారు.

ఇలా ప్రతి ఇంటా వెల్లువిరిసిన సంక్షేమాల సౌరభాలతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన ఏడాది పాలనలో ఎమ్మెల్యే పులివర్తి నాని కి ప్రతి ఇంటా పూలబాటగా మారింది. చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని చే పట్టిన ఏడాది సూపరిపాలన కార్యక్రమం ఎర్రవారి పాలెం మండలంలో ఉస్తికాయల పెంట పంచాయతీ లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నానని తెలిపారు . వ్యక్తి అభివృద్ధి చెందితేనే వ్యవస్థ అభివృద్ధి చెందుతుందని గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతులతో పాటు మునుపెన్నడును జరగనంత అభివృద్ధిని చేసి చూపించానని అన్నారు. భావితరాల భవిష్యత్తు కోసం భరోసాగా నిలిచిన కూటమి ప్రభుత్వానికి ప్రజా ఆశీస్సులు మెండుగా ఉన్నాయని అన్నారు. అనంతరం ఇంటింటా పార్టీ ప్రచార కరపత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమం లో.తలకోన ఛైర్మన్ సోమనాద్ రెడ్డి,కన్వీనర్ దేశిరెడ్డ్ రఘునాథ్ ,మహేష్ నాయుడు, మధు, చిన్నప్పరెడ్డి అశోక్ రెడ్డి నిరంజన్, హరిశ్చంద్ర,బానుప్రకాష్ బాలకృష్ణ నాయుడు, లక్షిదేవి,దేవి తదితరులు పాల్గొన్నారు.

# జనసరక్ష కార్యక్రమం సామాజిక భద్రత పథకాలపై అవగాహన



పీలేరు జూలై 15 మనం న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమంలో భాగంగా మంగళవారం పీలేరు మండలంలోని దొడ్డిపల్లి గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతా కార్యక్రమం లో సామాజిక భద్రత పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ దొడ్డిపల్లి బ్రాంచ్ మేనేజర్ వెంకటేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిఎం సురక్ష బీమా యోజన పిఎం జీవనజ్యోతి బీమా యోజన డిజిటల్ ట్రాన్సాక్షన్ గురించి ప్రజలకు వివరించారు. మొదటి కౌన్సిలర్ సి సుధాకర్ మాట్లాడుతూ ఆర్బిఐ విడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పీలేరు కేంద్రంగా మూడు మండలాల్లో పనిచేస్తుందని ఇందులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏపీ అటల్ పెన్షన్ యోజన పథకంపై అవగాహన కలిగించారు. ఈ పథకంలో 18 సంవత్సరాల నుంచి 40 సంవత్సరాల వయసు మధ్య వారందరూ కూడా అర్హులు అన్నారు. ఈ పథకంలో చేరిన వారు 61 సంవత్సరం నుంచి పెన్షన్ పొందవచ్చు అని సూచించారు వారి వారి వయసు ఆధారంగా ప్రతి నెల వారి వ్యక్తిగత ఖాతా నుంచి చెల్లించవచ్చని సూచించారు. సామాజిక భద్రత పథకాలలో చేరిన వారు ఏ కారణం చేతనైనా మరణించినట్లయితే ఆ వ్యక్తి యొక్క డాక్యుమెంట్స్ ను సంబంధిత బ్యాంకు అధికారులకు లేదా సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ గాని తెలియజేసినట్లయితే వారు క్లైమ్ పొందుటకు సులభతరం అగునని ఈ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వెలుగు సిసి కవిత మాట్లాడుతూ ఈ ఆర్థిక అక్షరాస్య కార్యక్రమంలో అన్ని పథకాలపై సమగ్రంగా అవగాహన కల్పించడం వల్ల మా సభ్యుల్లో 90% వరకు ఈ పథకాలలో చేర్చిడం జరిగిందని ఇంకా 10% సభ్యులు కూడా వీలైనంత తొందరలో చేర్చగలమని మొదటి కౌన్సిలర్ సి సుధాకర్ చొరవ వల్లనే మేము ఇంత ప్రగతిని సాధించగలిగామని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ దొడ్డిపల్లి బ్రాంచ్ వారు మాకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్నారు అని వారికి మరొక్కసారి నా ధన్యవాదాలు తెలియ చేసుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర సుజాత మహిళలు పాల్గొన్నారు.

# జిల్లాలో మాతృ మరణాలపై సమీక్ష

**అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్వో హెచ్చరిక**



తిరుపతి కలెక్టరేట్, జూలై 15 (మనం న్యూస్) తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి చాంబర్ నందు మాతృ మరణాలపై సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ మాట్లాడుతూ గర్భిణి స్త్రీ 3వ నెలలో నమోదు అయినప్పటి నుండి సురక్షిత ప్రసవం జరిగేంత వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యాధికారిదే పూర్తి భాద్యతని తెలిపారు. గర్భవతులకు ధనుర్వాతం సోకకుండా టీకాలు వేయించడం రక్తహీనత పరీక్షలు చేసి రక్షహీనత లేకుండా ఐఎఫ్ఏ మాత్రలు ఇప్పించడం, హైరిస్క్ ఉన్న గర్భిణి స్త్రీలను ప్రారంభం లోనే గుర్తించి వారికి తగిన చికిత్స ఇప్పించడం ఏఎన్ఎమ్ లు భాద్యతగా చేయాలని ఆదేశించారు. ఈడిడికి పదిరోజుల ముందు నుంచి గర్భవతుల పరిస్థితిని ఫోన్ ద్వారా తెలుసుకుని ఆసుపత్రిలో ప్రసవించేలా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. రక్తహీనత గల గర్భవతులుంటే వారికి అవసరమైతే ఐరన్ సూక్రోస్ వంటివి డాక్టర్ పర్యవేక్షణలో ఇప్పించాలని, హైరిస్క్ గర్భవతుల విషయంలో మరింత జాగ్రత్తగా వారం రోజులు ముందే ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాల శాతం పెంచాలని అవసరమైతే తప్ప సిజేరియన్ ఆపరేషన్లు చేయరాదని తెలిపారు. యుక్త వయసు రాక మునుపే గర్భం దాల్చకుండా అవగాహన పెంచాలని ఎక్కడైనా టీనేజ్ ప్రెగ్నెన్సి సంభవిస్తే సంబంధిత సిబ్బంది పై చర్యలు తీసుకో బడునని హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడ కూడా ప్రసవ కారణాల తో ఏ తల్లి మరణించ కూడదని ఒక వేళ మాతృ మరణం సంభవించి నట్లైతే శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలోజిల్లా వైద్య ఆరోగ్య శాఖ డిఐఓ డాక్టర్ శాంతకుమారి, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రమీలా దేవి, డాక్టర్ రాధ అనస్థిషియా హెచ్ఓడి, డాక్టర్ సంధ్య ఎమ్డిఎస్ఆర్ నోడల్ ఆఫసర్, డాక్టర్ ప్రసన్న టాగూర్ బ్లడ్ బాంక్ మేనేజర్, డాక్టర్ లీలా కృష్ణ వైద్యాధికారి పిహెచ్సి చెన్నూర్, మంజుల డీపిహెచ్ఎన్ఓ, ఖాజావల్లి డిప్యూటి డెమో, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి చంద్రగిరి మండల అధ్యక్షులుగా కాకి మాను మునిరాజు



చంద్రగిరి జూలై 15 మనం న్యూస్ : చంద్రగిరి బిజెపి మండల అధ్యక్షులుగా కాకి మాను మునిరాజు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం చంద్రగిరి లో ఢిల్లీ హొటల్ నందు చంద్రగిరి బిజెపి మండల నాయకులు మరియు కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల ఎన్నికల ఇంచార్జ్ టీడీ వరప్రసాద్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె వెంకట ముని ముఖ్య అతిథులుగా పాల్గొని బిజెపి చంద్రగిరి మండల ఎన్నికలు నిర్వహించారు.మండలంలోని క్రియాశీలక సభ్యులు మరియు పోలింగ్ బూత్ సభ్యులు మాజీ జిల్లా అధ్యక్షులు సుబ్రహ్మణ్యం యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు ముని గంగిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కె వెంకట ముని, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ సునీల్ యాదవ్. నూతన ఎన్నికైన మండల అధ్యక్షులు కాకి మాను మునిరాజు కు పుష్పగుచ్చం ఇచ్చి దుశ్శాలవతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా పలువురు బిజెపి నాయకులు సంగీతం దొరసామి, ఇందు శేఖర్, గురవయ్య, లక్ష్మయ్య, కె.రాణి, ప్రశాంతి, జిల్లా మోర్చా ప్రధాన కార్యదర్శి లక్ష్మమ్మ, చంద్రకళ, బుజ్జి, దొరస్వామి నాయుడు, మాజీ మండల అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి సత్కరించిన వారిలో వీరు ఉన్నారు. నూతన అధ్యక్షులు కాకిమాను మునిరాజు మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు మరియు చంద్రగిరి బిజెపి నాయకులు, కార్యకర్తలందరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.

## సత్యవేడునియోజకవర్గం అభివృద్ధి సాయం చేయాలని సీఎం ని కోరిన శంకర్ రెడ్డి.



సత్యవేడు, జులై 15,మనం న్యూస్. ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని సత్యవేడు ప్రోగ్రాం కో ఆర్డినేటర్ శంకర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. సత్యవేడు నియోజకవర్గం అభివృద్ధికి సాయం అందించాలని సీఎం ను కోరారు. సత్యవేడు అభివృద్ధికి సహకరిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఏడు మండలాలకు సంబంధించి పార్టీ బలోపేతం పై పలు అంశాలను చర్చించినట్లు తెలిసింది.

ప్రధానంగా వరదయ్యపాలెం, సత్యవేడు ,నాగలాపురం లింకు రోడ్లు అధ్వానంగా ఉన్న విషయాన్ని తెలియజేసి కొత్త రోడ్లు వేయడానికి అవసరమైన నిధులు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడుకు టిడిపి పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వినతి పత్రం అందించారు. సానుకూలంగా స్పందించిన సీఎం చంద్రబాబు నాయుడు టిడిపి పార్టీ శ్రేణులను కలుపుకొని సత్యవేడు నియోజకవర్గం లో పార్టీని బలోపేతం చేయాలని సూచించినట్లు సమాచారం. సంబంధిత ఆర్థిక శాఖ అధికారులతో నిధులు మంజూరు చేయమని సీఎం ఆదేశించినట్లు, ప్రిన్సిపల్ కార్యదర్శికి సైతం ఆదేశాల అందినట్లు తెలిసింది. వీఆర్ కండ్రిగ, దాస్ కుప్పం రోడ్డు, నాగలాపురం బైపాస్ లింక్ రోడ్డు, తీపి కోట నాగలాపురం రోడ్డు, సత్యవేడు కదూరు రోడ్డు, ఇలా మూడు మండలాలకు సంబంధించి అద్వానంగా ఉన్న రోడ్లను, నూతన రోడ్లు ఏర్పాటు చేసేందుకు ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి కృషి చేయడం అభినందనీయం.

## మధ్యవర్తిత్వంతో వివాదాలు పరిష్కారం

**ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి యస్ శ్రీనివాసు**



పీలేరుజులై 15 మనం న్యూస్: రాజీకి అర్హత కలిగిన వివాదాల పరిష్కారానికి మధ్యవర్తిత్వం ఎంతో ప్రయోజనమని ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి ఎస్. శ్రీనివాసు అన్నారు. కోర్టు సముదాయంలో మంగళవారం న్యాయవాదులు, పోలీస్ అధికారులు, కక్షిదారులతో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. మధ్యవర్తిత్వంతో వివాదాలు పరిష్కరించుకుంటే కలిగే ప్రయోజనాలపై ప్రజలకు కక్షిదారులకు వివరించేందుకు 90 రోజులపాటు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు, మధ్యవర్తిత్వం పైన జూలై 10 తారీకు నుండి 16వరకు అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కక్షిదారులు ,పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ గాఎం. జయశంకర్.



బంగారు పాల్యం జూలై 15 మనం న్యూస్. వైయస్సార్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ గా. బంగారుపాలెం మండలం కీరమంద. ఎం. జయశంకర్. ఎన్నికైన సందర్భంగా మంగళవారం. జయశంకర్ మాట్లాడుతూనన్ను నమ్మి నాకు ఈ పదవి ఇచ్చేందుకు పెద్దలు. మాజీ మంత్రివర్యులు. పుంగనూరు శాసనసభ్యులు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి. పార్లమెంటు సభ్యులు వెంకట మిథున్ రెడ్డి కి. చిత్తూరు జిల్లా వైయస్సార్ పార్టీ మాజీ ఎమ్మెల్యే. తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ ఛైర్మన్. కరుణాకర్ రెడ్డి కి. పూతలపట్టు వైఎస్ఆర్ పార్టీ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ కు. మాజీ ఎమ్మెల్యే లలిత థామస్. మాజీ జడ్పీ ఛైర్మన్ ఎం. బి. కుమార్ రాజాకు. మండల కన్వీనర్ రామచంద్రారెడ్డికి. మండల వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డికి. నా నన్ను నమ్మి నాకు ఈ పదవి ఇచ్చినందుకు వైయస్సార్ పార్టీ కుటుంబ సభ్యులకు నాతోటి కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. నేను వైయస్సార్ పార్టీకి కష్టపడి సర్పంచ్ ఎన్నికల్లో గాని. ఎంపీటీసీ ఎన్నికల్లో గాని. వైయస్సార్ పార్టీ అభ్యర్థులను గెలిపించి పార్టీ కోసం సేవ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువైఎస్ అపార్ట్ నాయకులు పాల్గొన్నారు

## గిరిజన బాలుర వసతి గృహంను పరిశీలించిన బొజ్జల బృందమ్మ.



శ్రీకాళహస్తి, జులై 13,మనం న్యూస్. పట్టణం లోని ఎస్టీ బాలుర వసతి గృహం ను శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ మంగళవారం తనిఖీ చేశారు. వంటల నాణ్యతను పరిశీలించారు. అక్కడున్న విద్యార్థులను వసతులను అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు రేణుకమ్మ అనారోగ్యంతో చికిత్స పొందుతుండగా ఆమెను ఇంటి వద్ద బృందమ్మ పరామర్శించి ధైర్యం చెప్పారు.

## మునిసిపాలిటి లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో 11క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్



కుప్పం జూలై 15 మనంన్యూస్: కుప్ప మున్సిపాలిటీకి సంబంధించి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ , ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం , టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు సూచనల మేరకు 11వ క్లస్టర్ ఇన్చార్జి కన్నన్, కో ఇన్చార్జి తిరుమగళ్ ఆధ్వర్యంలో కుప్పం పట్టణం కొత్తపేట 15వ వార్డు, 177, 178 బూతుల పరిధిలో జరుగుతున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో కొత్తపేట యూనిట్ ఇంచార్జ్ ముఖేష్, కో ఇన్చార్జి వరదరాజులు, మునియప్ప, 15వ వార్డు పార్టీ అధ్యక్షులు సుకుమార్, బూత్ ఇంచార్జ్ అంజి, కో ఇంచార్జ్ హరినాథ్ గౌడ్, మైనార్టీ నాయకులు రియాజ్, ఇమ్రాన్ పాల్గొని సమస్యలపై ఆరా తీస్తూ... ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని, కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరించడం జరిగింది.



## ఎస్ ఎస్ యఫ్ ఆధ్వర్యంలో ఆషాడ మాసం అమ్మవారికి సారే సమర్పణ

పీలేరు జూలై 15 మనం న్యూస్: పీలేరు పట్టణం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో వెలిసిన శ్రీ రౌద్రాల అంకాలమ్మ తల్లికి ఆషాఢ మాసం సందర్భంగా ఎస్ ఎస్ ఎఫ్ తరుపున మంగళవారం సారె సమర్పించడం జరిగింది. ఈ నెల 20 వ తారీఖున చర్లోపల్లిలో వెలసిన శ్రీ రెడ్డెమ్మ తల్లి వారి సారె సమర్పణ కార్యక్రమానికి అందరు హాజరు కావాలని విన్నవించడం జరిగింది. ఈ సందర్భంగా సత్య కుమారి, చంగమ్మ మాట్లాడుతూ ఆషాడ మాసం అంటే అమ్మవారికి ప్రీతికరమైన మాసం అని గ్రామదేవతైన శ్రీ రౌద్రాల అంకాలమ్మ గంగమ్మ తల్లికి సారే సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని. రాష్ట్రంలో వర్షాలు బాగా కురిసి ఎటువంటి కరువు కాటకాలు వ్యాధులు బారిన పడకుండా ప్రజలందరూ సుభిక్షంగా ఉండేలాగా దీవించాలని ప్రజలందరూ నిస్వార్ధంగా జీవించాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సహా కన్వీనర్ మద్యాల సత్యకుమారి మండల మహిళా కన్వీనర్ కరమల చంగమ్మ మహిళా సహ కన్వీనర్ కరమల రమాదేవి టి టీ డి ఆధ్వర్యంలో బాపూజీ నగర్ లో నిర్మించిన శ్రీసీతా రామాలయ ధర్మకర్త శ్రీమతి చంద్రమ్మ మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు మరియు గోకులం షెడ్లను పరిశీలించిన ఎంపీడీవో

**మండలానికి రెండవ విడతగా 130 గోకులం షెడ్లు మంజూరు**





శాంతిపురం మండలం జూలై 15 మనం న్యూస్: అబకలదొడ్డి గ్రామం దామలచెరువు నందు జరుగుతున్న ఉఫాదిహామి పనులను ఎంపీడీవో ప్రేమ్ రాజ్ కుమార్ తనిఖీ చేశారు. కొలతల మేరకు పనులు చేసి రోజుకు 300/-రూ,,లు గిట్టుబాటు అయ్యే విధముగా పనులు కల్పించాలని క్షేత్రసాయకులను ఆదేశించారు. వర్షాకాలంలో నీరు నిల్వ వుండుటకు అనుకూలంగా పనులు జరిపించాలని సూచించారు. ఈ సంధర్భముగా ఎంపీడీవో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశానుసారం మండలమునకు కొత్తగా రెండవ విడత క్రింద 130 గోకులం షెడ్లు మంజూరైనదని, వీటి విలువ సుమారు 3 కోట్ల రూపాయలని, వీటి పనులను త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. మొదటివిడతలో 126 గోకులం షెడ్లు మంజూరు కాబడి నిర్మాణం పూర్తి అయిన వాటికి ఇప్పటి వరకు 1.10 కోట్ల రూ,,లు చల్లించడం జరిగిందని, ఇంకనూ సుమారు 1.76 కోట్ల రూ,,లు చెల్లించవలసి వున్నదని, ఈ నగదును వెంటనే చెల్లిస్తామని తెలిపారు. పాడిరైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కల్పించినటువంటి ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పి. ఇ. ఎస్ స్పెషాలిటీ ఆసుపత్రి నందు డయాబెటిక్

**మరియు ఎండోక్రైనాలజీ విభాగం ఆధ్వర్యంలో రాయితీతో కూడిన వైద్య సేవలు**

కుప్పం జూలై 15 మనం న్యూస్: కుప్పం పి .ఇ. ఎస్ స్పెషాలిటీ ఆసుపత్రి డయాబెటిక్మరియు ఎండోక్రైనాలజీ విభాగం వైద్యులు డాక్టర్ విక్రమ్ గారి ఆధ్వర్యంలో15.7.2025 నుండి 31.07.2025 వ తేదీ వరకు రాయితీతో కూడిన వైద్య సేవలుఅందిస్తున్నట్లు ఆసుపత్రి యాజమాన్యం తెలియజేసింది. ఈ సందర్భంగాచెక్కర వ్యాధి, గర్భధారణ మధుమేహం, థైరాయిడ్ సమస్యలు లిపిడ్ /కొలెస్ట్రాల్ సమస్యలు, ఇన్సులిన్ పంపు, అస్టియోపోరోసిస్, కాల్షియం రుగ్మత,రక్త పోటు, పిట్యూటరీ, అడ్రినల్ రుగ్మతలు, ఇతర హార్మోన్ సమస్యలకు 20శాతంరాయితీతో వైద్య సేవలు అందిస్తున్నట్లు పై సమస్యలతో బాధపడువారుపి.ఇ. ఎస్ స్పెషాలిటీ ఆసుపత్రి డయాబెటిక్ విభాగము నందు వైద్య సేవలుపొందవచ్చునని మెడికల్ సూపరింటెండెంట్ డా. సుబ్రమణ్య ఎన్ కెతెలియజేశారువివరాలకు 9100773477 నెంబర్ నందుసంప్రదించగలరని ఈ యొక్క గొప్ప అవకాశాన్ని యావన్మంది ప్రజానీకం వినియోగించుకోగలరని తెలియజేశారు.

## రైతుల అంగీకారంతోనే కుప్పం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్పోర్ట్ కోసం భూసేకరణ చేయాలి



శాంతిపురం మండలం జూలై 15 మనం న్యూస్: శాంతిపురం మండల పరిధిలోకి వచ్చే దండి కుప్పం,30 సొన్నేగానిపల్లి, అమ్మవారిపేట, రెవెన్యూ గ్రామాలకు చెందిన రైతుల బలవంతపు భూసేకరణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశామని వ్యవసాయ కార్మిక , రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఓబులరాజు శాంతిపురం లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో తెలిపారు. ఈ కూటమి ప్రభుత్వం 2013 భూసేకరణ చట్టాన్ని పాటించలేదు,పూర్తిగా ఉల్లంఘించారు అని అన్నారు. ఎనిమిది వారాలు గడువు ఇవ్వాలి. నోటిఫికేషన్ ఇచ్చిన పదిహేను రోజుల్లో ఇవ్వాలని బెదిరింపు ధోరణిలో. ఇష్టపూర్వకంగా ఇచ్చే వారి నుండి భూములు లాక్కోవద్దు. కొత్త నోటిఫికేషన్ ఇచ్చి రైతులు అంగీకరిస్తేనే బలవంతంగా తీసుకునే ప్రయత్నం చేస్తే కోర్టు ముందు వ్యవసాయ కూలీలకు కూడా 2013 చట్టప్రకారం పరిహారం ఇవ్వాలి. వ్యక్తికి నెలకు ఐదు వేల భృతి, కుటుంబానికి ఐదు లక్షల పరిహారం. ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో చట్టాన్ని వంద శాతం అమలు చేయాలి. అంగీకారం తో భూములు తీసుకోవాలి. కోర్టుకు వెళ్లని రైతులకుంకూడా ఈ తీర్పు వర్తిస్తుంది. ఎయిర్పోర్ట్ భూముల్లో 3500 మంది కూలీలు ఉన్నారు. రైతులకు ఆ భూములపై ఆధారపడి బతుకుతున్న కూలీలకు అన్యాయం జరిగితే న్యాయం కోసం పోరాటాన్ని కూడా వెనుకాడమని అన్నారు. ఈ కార్యక్రమం లో చక్రపాణి రెడ్డి, ఎస్.కె సుబ్రహ్మణ్యం గౌడ్,జయప్ప గౌడు, జ్ఞానేంద్ర, విజయ్ కుమార్,సోమశేఖర్,నారాయణప్ప, సురేష్ రెడ్డి,రామచంద్ర,విజయ్, ప్రకాశ్ రెడ్డి,పాపన్న పలువురు పాల్గొన్నారు.

## తెలుగు బహుజన పార్టీకి షోకాజు



తిరుపతి కలెక్టరేట్, జూలై 15 (మనం న్యూస్) జిల్లాలో 2019 నుండి గత 6 ఏళ్లలో కనీసం ఒక్క ఎన్నికలో కూడా పోటీ చేయని రిజిస్టర్ చేయబడన గుర్తింపు లేని రాజకీయ పార్టీలకు భారత్ ఎన్నికల సంఘం షో కాజ్ నోటీసులను జారీ చేసిందని తిరుపతి జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఎస్.వేంకటేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. గూడూరు, మిట్టపాలెం వీధి లోని తెలుగు బహుజన పార్టీకి షో కాజు వచ్చినట్లు తెలిపారు. ఈ నోటీసులో ఆ పార్టీ అధ్యక్షులు గానీ, కార్యదర్శి గాని ఈ నెల 16వ తేదీలోగా ప్రధాన ఎన్నికల అధికారికి అన్నీ రకాల ఆధార పత్రాలతో రాత పూర్వకంగా వివరణ లేఖ అంద జేయాల్సి ఉంటుందన్నారు. వెలగ పూడి, రాష్ట్ర సచివాలయం, 5వ బ్లాక్ లో ప్రధాన ఎన్నికల అధికారి ఎదుట ఈ నెల 21 లోపు హాజరు కావాలని ఆ ప్రకటనలో సూచించారు.

# పొగాకు అమ్మిన దుకాణదారులపై చట్టరీత్యా చర్యలు తప్పవు!

**ప్రజల ఆరోగ్యమే మనందరి బాధ్యత**

**పూతలపట్టు సిఐ :కృష్ణమోహన్**



పూతలపట్టు జూలై 15(మనం న్యూస్)బీపొగాకు అమ్మిన దుకాణదారులపై చట్టరీత్యా చర్యలు తప్పవని ప్రజల ఆరోగ్యమే మన అందరి బాధ్యతని పూతలపట్టు సీఐ కృష్ణమోహన్ దుకాణదారులను హెచ్చరించారుపూతలపట్టు ముత్తి రేవులవద్ద గల ఎస్ వి సెట్ కళాశాల వద్దగల పలు దుకాణాలను మంగళవారం సిఐ కృష్ణమోహన్ తన సిబ్బందితో కలిసి పలు దుకాణాలను తనిఖీ చేశారు

2003 చట్టం ప్రకారం కఠిన నిబంధనలుప్రకారం దుకాణాలను తనిఖీ చేశారుఈ సందర్భంగా ఆయన మంగళవారంఒక ప్రకటనలో తెలియజేశారుప్రజల ఆరోగ్య పరిరక్షణ కొరకు యువతను పొగాకు పదార్థాల బారిన పడకుండా నాకు చర్యలు తీసుకుంటామన్నారు 2003 చట్టాన్ని కఠినంగా అమలు చేయడంపై ప్రభుత్వం తీవ్రంగా దృష్టి సారించింది. ఈ సందర్భంగా అన్ని చిన్న దుకాణాల యజమానులకు/విక్రేతలకు కింది సూచనలు జారీ చేయడమైనది

నిషేధిత విక్రయాలుచేసే వస్తువులు 1. సిగరెట్లు 2. బీడీలు 3. హాన్స్ ప్యాకెట్లు 4. గుట్కా, పాన్ మసాలా తుంపాకుతో కూడినవి 5. ఇతర పొగాకు ఉత్పత్తులునిషేధితప్రాంతాలు పాఠశాలలు, కళాశాలలు, ఆంగ్లమాధ్యమ పాఠశాలల చుట్టూ 100 మీటర్ల పరిధిలో విక్రయం పూర్తిగా నిషిద్ధం. బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ఆసుపత్రులు వంటి సార్వజనిక ప్రదేశాల వద్ద విక్రయం జరగకూడదు. చట్టం ఉల్లంఘనకు జరిమానా / శిక్షలు: మొదటిసారి నేరానికి ?200 నుంచి ?1000 వరకు జరిమానా విధించబడుతుంది. మళ్లీ నేరం చేస్తే జైలు శిక్ష విధించబడే అవకాశం ఉంది. లైసెన్సు రద్దు దుకాణం మూసివేత కూడా జరగవచ్చు దుకాణదారులు తప్పక సూచనలు పాటించండి: చిన్న పిల్లలకు, విద్యార్థులకు ఈ పదార్థాలు విక్రయించవద్దు. దుకాణాల వద్ద ఎటువంటి పొగాకు ఉత్పత్తులు కనిపించకుండా చూసుకోండి. చట్టం ప్రకారం వ్యవహరించండి %-% మేము సడలింపు ఇవ్వము. ఈ నిషేధానికి సహకరించకపోతే కఠిన చర్యలు తీసుకోబడతాయి. ప్రజల ఆరోగ్యం మనందర బాధ్యత. ప్రతి దుకాణదారు తగిన జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉంది.

# ద్రావిడ విశ్వవిద్యాలయంలో క్యాలిగ్రపి పై రెండ్రోజుల కార్యశాల






గుడిపల్లి జులై 15 మనం న్యూస్: ద్రావిడ విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో క్యాలిగ్రఫీపై ( విద్యార్థులు తమ చేతి వ్రాతపై పట్టు సాధించడానికి) గుంటూరు తదితర ప్రాంతాలనుంచి రామ్మోహన్ రావు మరియు వారి బృందంచేత కార్యశాలను ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువుకునే విద్యార్థులు కూడా ఆకర్షణీయమైన వ్రాతలు రాయాలి అనే దృఢ సంకల్పంతో గుంటూరు ప్రాంతానికి సంబంధించిన 11మంది ప్రభుత్వ పాఠశాలల్లో అధ్యాపకులుగా పని చేస్తున్న వారు తమ సొంత ఖర్చులతో వచ్చి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రవ ానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎం. దొరస్వామి మాట్లాడుతూ చేతి వ్రాత అనేది మనిషి యొక్క వ్యక్తిత్వ ప్రతిబింబమని తెలియజేశారు. నిష్ణాతుల ఆధ్వర్యంలో జరిగిన ఈ రెండ్రోజుల కార్యశాలలో విద్యార్థులు చాలా చురుక్కుగా పాల్గొని తమ చేతి వ్రాతలను చాలా అందంగా మెరుగు పరుచుకున్నారని తెలియజేశారు. రిజిస్ట్రార్ ఆచార్య వి. కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఎలాంటి లాభాపేక్ష లేకుండా సుదీర్ఘ ప్రయాణం చేసి లుసిడ అనే ఫాంట్ లో 81 మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన బృందాన్ని అభినందించారు. ఈ కార్యశాలలో 12 మంది విద్యార్థుల చేతి వ్రాతలు అత్యుత్తమమైనదిగా గుర్తించారు. మొదట బహుమతిగా విద్యార్థిని హేమలత రెండవ బహుమతిగా ఈశ్వర్చంద్ ను గుర్తించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ద్రావిడ విశ్వవిద్యాలయం విద్యాత్మక పీఠాధిపతి ఆచార్య. శ్యామల, స్కూల్ డీన్ శివకుమార్, ఆంగ్ల విభాగ శాఖ అధ్యక్షుడు ప్రో. రాజేంద్ర ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డా. హరి క్రిష్ణ కార్యనిర్వాహకులు డా. మురళి క్రిష్ణ, డా. వరదరాజులు , అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మిట్స్ కళాశాలకు డీమ్డ్ యూనివర్సిటీ హొదా

**రాయలసీమలోనే తొలి డీమ్డ్ యూనివర్సిటీ ఇదే**

**ఈ ఏడాది నుండే అడ్మిషన్లు అంతటా హర్షం**

**అన్నమయ్య జిల్లాకు మకుటాయమానం**

**జిల్లా విద్యాభివృద్ధిలో కీర్తి కిరీటం**







కురబలకోట, జూలై 15, మనం న్యూస్: అంగళ్లు దగ్గరున్న మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల డీమ్డ్ యూనివర్సిటీ (విశ్వ విద్యాలయం)గా హొదా లభించింది. ఈమేరకు న్యూఢిల్లీలోని యూజీసీ మంగళవారం ప్రకటించింది. మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం. విద్యార్థులు, అధ్యాపకులు, పాలక వర్గ సభ్యులు, కళాశాల శ్రేణులతో పాటు అన్నమయ్య జిల్లా వాసులు హర్షాతిరేకం వ్యక్తం చేశారు. ఇదొక సరి కొత్త నూతన ప్రస్థానమని విద్యా వేత్తలు అభిప్రాయపడుతున్నారు. 1998లో ప్రారంభమైన ఈ కళాశాల అంచెలంచెలుగా ఎదిగి రెండు దశాబ్దాలుగా అనేక రికార్డులు సృష్టించింది. పరిశోధన, విజ్ఞాన ప్రదర్శనలు, పారిశ్రామిక సహకారాల్లో విశేషంగా రాణించింది. మరెన్నో గుర్తింపులు పొందింది. ఎన్బీఏ, న్యాక్ వంటి సంస్థల గుర్తింపు పొందింది. వీటన్నింటిని పరిగణలోకి తీసుకుని కేంద్ర ప్రభుత్వం నుండి డీమ్డ్ హొదా లభించింది. దీంతో ఈ కళాశాల ఉన్న తంబళ్లపల్లె నియోజక వర్గానికే కాకుండా పక్కనున్న మదనపల్లె నియోజక వర్గంకు కూడా ఇది తలమానికంగా మారింది. ఈ ప్రాంతం వారికి గర్వకారణం కూడా. ఇన్నేళ్లు యూనివర్శిటీ అంటే తిరుపతి, అనంతపురం లేదా పక్కనున్న కర్నాటక, మద్రాస్ లోని యూనివర్శిటీలకు ఉన్నత చదువులకు వెళ్లాల్సి వచ్చేది. వ్యయప్రయాసలకు గురికావాల్సి వచ్చేది. ఇప్పుడు మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల యూనివర్శిటీ కావడంతో ఉన్నత చదువులు దగ్గరయ్యాయి. ఈ ప్రాభవంతో మిట్స్ కళాశాల ప్రకాశవంతంగా కన్పిస్తోంది. ఈ శుభ సందర్భంగా కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థులు ఇతర సిబ్బంది ఆనందోత్సాలతో సెల బ్రేట్ చేసుకున్నారు. టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. జిల్లా విద్యాభివృద్ధిలో మరో మైలు రాయిగా నిలిచింది. విద్యా దీప్తి, ప్రాంతీయ ప్రభావం పెల్లుబుకుతోంది. కోర్సుల రూపకల్పన, పారిశ్రామిక భాగస్వామ్యం వంటి విషయాల్లో స్వతంత్రంగా ముందుకెళ్లే అవకాశం లభించింది. విదేశీ ఉన్నత విద్యా సంస్థల సహకారంతో పలు అంతర్జాతీయ విద్యా అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి. అంతేగాకుండా సీట్ల భర్తీ నుండి ఫీజుల నిర్దేశం నిర్ణయం యాజమాన్యానికి ఉంటుంది. ఫీజు రీయింబర్స్మెంట్ నిధుల కోసం ఎదురు చూసే బాధలు కూడా తప్పుతాయి. ఇది అన్నమయ్య జిల్లా విద్యా క్షేత్రంలో మరో ఘన విజయంగా చెప్పవచ్చు. మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల డీమ్డ్ యూనివర్సిటీగా గుర్తింపు పొందడం కళాశాలకే కాకుండా రాయలసీమ ప్రాంతానికే మకుటాయ మానం. కీర్తి కిరీటం కూడా. మిట్స్ కళాశాలకు డీమ్డ్ యూనివర్సిటీ హొదా లభించడం పట్ల కరస్పాండెంట్ డాక్టర్ నాదేళ్ల విజయభాస్కర్ చౌదరి వ్యక్తం చేశారు. ఇది మాకొక గౌరవించదగిన బాధ్యత అన్నారు. విద్యార్థులకు, యువతకు విద్యా పరంగా మరింత అభివృద్ధికి, ప్రగతికి సోపానంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రపంచ స్థాయిలో అవకాశాలను అందించేందుకు సుగమం అయిందని పేర్కొన్నారు. రాయలసీమ జిల్లాలలోనే సాంకేతిక విద్యా కేంద్రంగా ఉన్నతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో మరింత ముందుకు సాగుతామని సంతోషం వ్యక్తం చేశారు. రాయలసీమ లోనే తొలి కేంద్రీయ డీమ్డ్ యూనివర్సిటీగా కూడా కళాశాల రికార్డు సృష్టించడం మరింత ఆనంద కరంగా ఉందన్నారు

# సమాజ సేవలో దూసుకెళ్తున్న యువ నాయకుడు పైనేని మురళి..



ఎస్ఆర్ పురం జూలై 15 మనం న్యూస్.. ఎస్.ఆర్.పురం మండలానికి చెందిన పైనేని మురళి సామాజిక సేవలో అద్భుతంగా రాణిస్తున్నారు .చిన్న వయసు లోనే ప్రజల కష్టాలను తనవిగా భావిస్తూ నిరుపేదలకు అండగా నిలుస్తూ ,సమాజసేవా దృక్పదంతో ముందుకెళ్తున్నాడు పైనేని మురళి. తన పరిధిలోని ప్రతి గ్రామానికి వెళ్ళి , ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొంటూ...ఆ కష్టాలను తనవిగా..మోస్తూ తగిన సాయం అందిస్తున్నారు. ప్రత్యేకించి తన నమ్మిన కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా నిలబడే పైనేని మురళి , ఆపద కుటుంబాలకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా.. చిరునవ్వుతో స్వీకరిస్తూ సమస్యలను పరిష్కరిస్తూ ఉంటారు. తను చదువుకున్న పాఠశాలలో... ప్రతి జ్ఞాపకం తనదేనంటూ, ప్రతి విద్యా సంవత్సరం 10వ తరగతి విద్యార్థులకు పరీక్షల సమయంలో కావాల్సిన సామాగ్రిని(పెన్నులు, పెన్సిల్స్ స్కేల్, ఏరేజరు,షాప్నరు,జామెంట్రీ బాక్స్) మొదలైనవి తన సొంత డబ్బుతో అందిస్తూ విద్యార్థులకు ఉత్సాహాన్నిస్తుంటారు. ఈ శౌర్యం విద్యాసంవత్సరం ప్రారంభంలో ఎంతోమందికి ప్రేరణగా నిలుస్తోంది. ఇంతటి సేవా కారక్రమాల వెనక ఉన్న మానవతా దృక్పదం అందరికీ ఆదర్శంగా మారుతోంది. వృద్ధులకు అనాధలను మరియు అత్యవసర సమయంలో వైద్య ఖర్చులకి సహాయం చేయడం ద్వారా ఆయన సామాజిక బాధ్యతనం నిబద్ధతతో నిర్వర్తిస్తున్నారు. సమజానికి మంచి చేయాలన్న సంతల్పంతో నడుస్తూ ఈ యువ నాయకుడిని ఆదర్శంగా తీసుకుని, మరెందరో యువత తమ గ్రామాల్లో సేవా కార్యక్రమాలు చేపడతారనే నమ్మకంతో ప్రజలు ఆయనను అభినందిస్తున్నారు.

# రూ. 50లక్షల విలువైన 192 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

**అక్రమ రవాణాకు అనువుగా రీఫర్లు, పలకలు గా మార్చివేత**

**నెల్లూరు జిల్లా చేజర్ల వద్ద ఘటన**

**లి కారు, మోటారు సైకిల్ స్వాధీనం**

**నలుగురు స్మగ్లర్లు అరెస్టు**




తిరుపతి క్రైమ్, జూలై 15,మనం న్యూస్:నెల్లూరు జిల్లా చేజర్ల అటవీ ప్రాంతంలో అక్రమ రవాణా కు అనుకూలంగా రీఫర్లు, పలకలు గా మార్చిన ఎర్రచందనం, ఇంకా దూలాలు, దుంగలు కలిపి 192 ఎర్రచందనం దుంగలను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించి నలుగురు స్మగ్లర్లను అరెస్ట్ చేసి వారు ఉపయోగించిన కారు, మోటారు సైకిల్ ను కూడా స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఏఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా, టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ జి. బాలిరెడ్డి మార్గ నిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ఎస్ఐ లింగాధర్ టీమ్, స్థానిక ఎఫ్ బీఓ ఐ జనార్దన్ తో కలసి సోమవారం నుంచి నెల్లూరు జిల్లా చేజర్ల అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. మంగళవారం తెల్లవారుజామున వీరు కలువాయి ఫారెస్ట్ బీటు పరిధి చేరుకోగా, అక్కడ ఒక కారు, ఒక మోటారు సైకిల్ తో కొంతమంది గుమికూడి కనిపించారు. వారిని హెచ్చరించి చుట్టుముట్టే లోపు పారిపోసాగారు. అయితే టాస్క్ ఫోర్స్ పోలీసులు నలుగురిని పట్టుకున్నారు వీరిలో ఇద్దరిని తమిళనాడు వాసులుగాను మరో ఇద్దరిని నెల్లూరు జిల్లా వాసులుగా గుర్తించారు. కారులో లోడ్ చేసిన ఎర్రచందనం తో పాటు సమీపంలో దాచి ఉంచిన వాటితో సహా 192 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ. 50 లక్షలు గా అంచనా చేశారు. వారిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించగా డీఎస్పీలు శ్రీనివాస రెడ్డి, షరీఫ్ లు విచారించారు. ఎస్ ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు



# రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు

ప్రతి ఒక్కరికి అందించే లక్ష్యమే ఇంటింటి కార్యక్రమం: మల్లెల రెడ్డి భాష.

పీలేరు జూలై 15 మనం న్యూస్. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సపరిపాలన ఇంటింటికి తొలి అడుగు కార్యక్రమం మంగళవారం కొత్తకోట వీధిలో మాజీ జెడ్పిటిసి రెడ్డి భాష మాజీ ఎంపీటీసీ సౌకత్ఆలి మైనారిటీ అధ్యక్షులు చాన్ బాషా క్లస్టర్ మహబూబ్బాషా ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి కరపత్రాలు అందించి వారికి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఏపీలోని ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందేలా ఇంటింటికి కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నారని అన్నారు. ఇప్పటికే తల్లికి వందనం అన్న క్యాంటీన్ ఆగస్టు నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం. రైతు భరోసా వృద్ధులకు పెన్షన్ పెంపు మెగా డీఎస్సీ నిర్వహించి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.

# శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంకు వైద్య పరికరాల సరఫరాకు ఈ - టెండర్ ఆహ్వానం




తిరుపతి (టిటిడి), జూలై 15,మనం న్యూస్:తిరుపతిలోని శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం ఆసుపత్రికి IGH FLOW NASAL CANNULA (HFNC%) - 4 నంబర్లు (On Buy back policy) సరఫరాకు అర్హులైనవారి నుండి ఈ-టెండర్లు ఆహ్వానించడమైనది. జూలై 25వ తేదీ సాయంత్రం 4.30 గంటలకు టెక్నికల్ బిడ్ ఉంటుంది. ఆసక్తి గలవారు ఈఎండి కింద 'Sri Venkateswara Pranadana Trust పేరిట రూ. 1 లక్ష డిడిని తీసి ఈ టెండర్‌లో పాల్గొనాల్సి ఉంటుంది.

www.tirumala.org, %https://tender. apeprocurement.gov.in% లలో పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు. తిరుపతిలోని శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం ఆసుపత్రి కార్యాలయం పనివేళలలో ఫోన్ నెంబర్ 9700131616 పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

# "సుపరిపాలన లో తొలి అడుగు"



మన రాష్ట్ర ముఖ్యమంత్రి, మరియు తెలుగుదేశం పార్టీ అధినేత శ్రీ శ్రీ శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ఆదేశాల మేరకు, మన గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ శ్రీ %ఎ.వీ%. థామస్ గారు సూచనల మేరకు వెదురుకుప్పం మండలం

దిగువ పల్లాలు గ్రామపంచాయతీ ఆళ్ళమడుగు గ్రామంలో జరిగిన "సుపరిపాలన లో తొలి అడుగు" 15.7.2025 వ తేదీ మంగళవారం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి రామయ్య, బూత్ కమిటీ కన్వీనర్ కోటేశ్వర్ రెడ్డి, కో బూత్ కన్వీనర్ %లా%. గోవింద్ స్వామి, యుగంధర్ రెడ్డి, మోహన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాల బాలికలకు న్యాయ అవగాహన సదస్సు

### పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ మరియు లీగల్ మహిళా కన్వీనర్ రేవతి కి సన్మానం

తిరుపతి జూలై 15 మనం న్యూస్ : ప్రభుత్వ పాఠశాల బాలికలకు న్యాయ అవగాహన సదస్సు ను తిరుపతి చిన్న బజారు వీధిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణంలో సోమవారం లీగల్ లిటరసీ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ మరియు లీగల్ మహిళా కన్వీనర్ రేవతి కి సన్మానించ్చారు. ఈ క్యాంపులో సీనియర్ న్యాయవాది మనోజ్ కుమార్ చట్టాలు స్త్రీల పట్ల దాడులు వాటి నివారణ ఉపాయాలు చట్టాల ద్వారా పరిరక్షణ అన్న అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మరో న్యాయవాది మల్లీశ్వరి గురించి చక్కగా వివరించడం జరిగింది. పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ మరియు లీగల్ మహిళా కన్వీనర్ రేవతి మాట్లాడుతూ నిర్భయ అభయ చట్టాలని అర్థం చేసుకోవాలని సూచించారు. ఎన్సిసి ఉపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూ ఈనాడు సమాజంలో నిలపట్ల జరుగుతున్న లైంగిక దాడులను వివక్షతను ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవాలని సూచించారు. మల్లీశ్వరి మాట్లాడుతూ ఈనాటి ఆడపిల్లలు తల్లి తప్ప మిగిలిన వారి వద్ద చొరవ చనువు చూపడం మంచిది కాదని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుని విజయ, సుకుమారి ఇత




# నిరాడంబరంగా "పులికంటి మోహన్ రెడ్డి" జన్మదిన వేడుకలు



చంద్రగిరి, జూలై 15 మనం న్యూస్ :తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు తొండవాడకు చెందిన పులికంటి మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం అభిమానులు, కార్యకర్తలతో కలసి నిరాడంబరంగా జరుపుకున్నారు. తెలుగుదేశం పార్టీలో చురుకైన నాయకుడిగా వ్యవహరిస్తూ పార్టీ అభివృద్ధికి విశేష సేవలందిస్తూ పంచాయతీలో ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం తన 55వ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి నిరాడంబరంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, అభిమానులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేదాంతపురం గ్రామ కమిటీ అధ్యక్షుడిగా చెరుకుల పరంధామ్ యాదవ్




తిరుపతి రూరల్: తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గ, తిరుపతి రూరల్ మండలం వేదాంతపురం పంచాయతీ టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా చెరుకుల పరంధామ్ యాదవ్ను నియమించినట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యక్షుడిగా ఎం. శ్యాం బాబు, ప్రధాన కార్యదర్శిగా తోట చిరంజీవి, కార్యనిర్వాహ కార్యదర్శులుగా కన్నెప్పరెడ్డి రవి రెడ్డి, కే ప్రదీప్ రెడ్డి, సి వెంకటేష్, కార్యదర్శిగా డి సాయి కుమార్ రెడ్డి, కోశాధికారిగా పి జయచంద్ర, తెలుగు యువత అధ్యక్షుడిగా ఎం నవీన్, జనరల్ సెక్రెటరీగా ఈ శివప్రసాద్, తెలుగు మహిళ అధ్యక్షురాలుగా కే లక్ష్మీదేవి, జనరల్ సెక్రెటరీగా కే జ్యోతి, రైతు అధ్యక్షుడిగా తిరుపాల్, జనరల్ సెక్రటరీగా వెంకటరమణారెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడిగా చెరుకుల ఢిల్లీ యాదవును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేసి, స్థానిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఘన విజయానికి కృషి చేస్తామన్నారు. నూతన కమిటీ సభ్యులకు స్థానిక టిడిపి నాయకులు అభినందనలు తెలియజేశారు.

# మామ మృతికి కారకురాలైన కోడలికి రిమాండ్



చౌడేపల్లి జూలై 15 మనం న్యూస్: మామ పై దాడి చేసి అతని మృతికి కారకురాలైన కోడలిని రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు ఆయన కథనం మేరకు...చౌడేపల్లి మండలం ఎ.కొత్తకోట పంచాయతీ అంకుతోటపల్లికి చెందిన చిన్న రెడ్డప్పను అతని సొంత కుమారుడు మనోహర్ రెడ్డి మార్చి 30న దాడి చేసి గాయపరిచాడు బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మార్చి 31న మనోహర్ రెడ్డి అతని భార్య సరస్వతమ్మలపై కేసు నమోదు చేశారు అయితే చికిత్స పొందుతున్న చిన్నపరెడ్డి ఏప్రిల్ 9న డిశ్చార్జ్ అయ్యి గ్రామానికి చేరుకున్నాడు కుమారుడు కోడలు తనను కొట్టారన్న మనస్తాపంతో ఏప్రిల్ 21న మృతి చెందాడు ఈ మేరకు కేసు నమోదు చేసి ఉన్న మృతుడి కుమారుడు మనోహర్ రెడ్డిని ఇప్పటికే రిమాండ్ కు తరలించారు ఈ నెల 15న కోడలు సరస్వతమ్మను అరెస్ట్ చేసి పుంగనూరు కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్కు ఆదేశించినట్లు ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు

# ఘనంగా పీర్ల ఊరేగింపు



చౌడేపల్లి జూలై 15 మనం న్యూస్: మండల కేంద్రమైన చౌడేపల్లి లో పీర్ల ఊరేగింపును ఘనంగా నిర్వహించారు స్థానిక గాంధీ బజారులో గల పీర్ల మటన్ నుంచి ముస్లిం సోదరులు బజార్ వీధి గాంధీ వీధి మోటార్ వీధి బస్టాండ్లలో ఊరేగింపుగా తీసుకువెళ్లి ఇంటింటి వద్ద పూజలు నిర్వహించారు ధూపాన్ని వేశారు ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ పెద్దలు పాల్గొన్నారు

# స్థానిక యువతకు పారిశ్రామిక అవకాశాలపై అవగాహన కార్యక్రమం


### ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్. మునిరత్నం, కడ పీడి వికాస్ మరమ్మత్






కుప్పం, జూలై 15 మనంన్యూస్: కుప్పం మున్సిపాలిటీకి సంబంధించిస్థానిక యువతకు పారిశ్రామిక అవకాశాలపై అవగాహన కల్పించేందుకు కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (కడ) ఆధ్వర్యంలో కడ కార్యాలయంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వ్యాపారం ప్రారంభించడానికి అవసరమైన దశలు, ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారీ, రుణాల లభ్యత, మార్కెట్ డిమాండ్, డిజిటల్ మార్కెటింగ్ వంటివి అంశాలపై యువపారిశ్రామికవేత్తలకు వివరించారు. ఎలా వ్యాపారం ప్రారంభించాలి? ఏవిధంగా ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు పొందాలి? అనే అంశాలపై ప్రత్యక్షంగా శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువత పాల్గొనడం జరిగింది. కార్యక్రమాన్ని ప్రారంభించిన కడ పొలిటికల్ చైర్మన్ కంచర్ల శ్రీకాంత్ కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నంఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం , డా. సురేష్ బాబు మరియు పార్టీ నాయకులు, తదితరులు హాజరయ్యారు.

# ఇంటింటా సత్తా సేకరణ కార్యక్రమంలో ఎంపీడీవో పురుషోత్తం



వెదురు కుప్పం.మనం న్యూస్ జూలై 15: వెదురుకుప్పం మండలంలోని మొండివెంగనపల్లి పంచాయితీలో జరుగు తున్న ఇంటింటికీ చెత్త సేకరణ కార్యక్ర మంను మరియు నల్లవెంగనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల చేతి పంపుల పనితీరును మండల పరిషత్ అభివృద్ధి అధికారి పురుషోత్తం గారు తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ పురుషోత్తం గారు మాట్లాడుతూ ఇంటింటికీ చెత్త సేకరణకి సంబంధించిన ఐవిఆర్ఎస్ కార్యక్రమం గురించి ప్రజలకు అవగాహన కల్పించవలసిందిగా మరియు పారిశుధ్యం, ఇంటింటికీ చెత్త సేకరణ, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ క్లీనింగ్, క్లోరినేషన్, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకుల దగ్గర పారిశుధ్య నిర్వహణ, ఎస్ డబ్ల్యు పిసి షెడ్ లో వర్మి కంపోస్ట్ తయారీ, గ్రామ పంచాయతీ పరిధిలో చాలా రోజులుగా పట్టించుకోకుండా వదిలేసిన పాత వ్యర్థాలను తొలగించడం, చేతి పంపుల నిర్వహణ వంటి కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించవలసిందిగా పంచాయతీ కార్యదర్శులకి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమ%శీ%లో నల్లవెంగనపల్లి సర్పంచ్ శివాజీ, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ నరసింహ, మొండివెంగనపల్లి పంచాయతీ కార్యదర్శి మునికృష్ణ, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంధి, హరిత రాయబారులు పాల్గొనడం జరిగింది.

# నేడు కేంద్ర మంత్రి తిరుపతి జిల్లాకు రాక

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్



తిరుపతి కలెక్టరేట్, జూలై 15 (మనం న్యూస్) కేంద్ర ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి చిరాగ్ పాస్వాన్ 2 రోజుల తిరుమల తిరుపతి పర్యటనలో భాగంగా నేడు తిరుపతి జిల్లా రానున్నారని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈనెల 16న కేంద్ర మంత్రి సాయంత్రం ఢిల్లీ విమానశ్రయం నుంచి బయలుదేరి తిరుపతి విమానాశ్రయం చేరుకుంటారని, అనంతరం తాజ్ హోటల్ కు చేరుకొని రాత్రి బస చేస్తారని తెలిపారు. 17వ ఉదయం 4.30 గంటల సమయం నందు తిరుమల శ్రీవారిని దర్శించుకుంటారని అనంతరం తిరిగి 7.45 గంటలకు తిరుపతిలోని తాజ్ హోటల్ చేరుకొని ఉదయం 11.10 నుండి 12.30 గంటల వరకు ఐఐటీ, తిరుపతి నందు జరుగు ఇంక్యుబేషన్ సెంటర్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొననున్నారని తెలిపారు. కార్యక్రమానంతరం మధ్యాహ్నం 2.05 గంటలకు తిరుపతి విమానాశ్రయం నుండి తిరుగు ప్రయాణం కానున్నారని తెలిపారు.

# వైయస్సార్సిపి ఇన్చార్జి కృపా లక్ష్మినీ సన్మానిస్తున్న పాదలపల్లి నాయకులు



ఎస్ఆర్ పురం జూలై 15 మనం న్యూస్.. ఎస్ఆర్ పురం మండలం లోని వెంకటాపురం పంచాయతీ పాదలపల్లి గ్రామం లోని వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు పార్టీ కార్యాలయం నుంచి మండల కార్యకర్తలుగా బి కృష్ణయ్య, ఆర్ చిట్టిబాబు బి సుధాకర్ ఆర్ పరదేశ్, బి కోటి, ఆర్ భరత్ మరియు సర్పంచ్ విజయ ఏకాంబరం నియమించినట్లు వైసీపీ నియోజకవర్గ ఇన్ఛార్జ్ కృపాలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయ ఏకాంబరం మాట్లాడుతూ తమకు ఈ పదవి రావడానికి కృషి చేసిన మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామికి గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జ్ కృపా లక్ష్మి కి కృతజ్ఞతలు తెలిపారు. పదవి పట్ల బాధ్యతగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషిచేసి రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని సీఎంగా గెలిపించుకుంటామని తెలిపారు అనంతరం పార్టీకి అభివృద్ధి కృషి చేస్తామన్నారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయ ఏకాంబరం, బి కృష్ణయ్య, ఆర్ చిట్టిబాబు బి సుధాకర్ ఆర్ పరదేశ్, బి కోటి, ఆర్ భరత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాపునాడు ఆధ్వర్యంలో అన్నదానం.




శ్రీకాళహస్తి, జులై 15,మనం న్యూస్.శ్రీకాళహస్తి పాతబస్టాండ్ కూడలి వద్ద కాపునాడు పెద్దలు కిర్తీ శేషులు కంటా శ్రీనివాసులు జ్ఞాపకార్థం కాపునాడు ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యుల చేతుల మీదుగా పేదలకు అన్నదానం చేశారు. ఘనంగా కార్యక్రమంలో కాపునాడు నియోజకవర్గం అధ్యక్షులు గరికపాటి చంద్రశేఖర్ బాబు, వారి మిత్రులు కొట్టే సాయిలు నిర్వహించారు. వీరితో పాటు పట్టణ ప్రముఖులు కంటా రమేష్, కంటా అశోక్ వారి మిత్ర బృందం కవిత, కొట్టే అనిల్, పోలస్వామి స్వర్ణమూర్తి, కొండుగారి కృష్ణకుమార్, పత్తి మణి, ఏ ఎస్ ఐ ప్రసాద్,టీచర్సుబ్బరామయ్య,బొక్కిసం కిరణ్ మణి, గరికపాటి రాధాకృష్ణ, వాసా సుధాకర్, పర్వతాల నవనీతయ్య, సీ ఈ ఓ సుబ్రహ్మణ్యం, గరికపాటి లిఖిత్,ప్రదీప్,పాలమాకుల కుమార్,ఇర్ల చిరంజీవి, పగడాల ప్రతాప్ లు పాల్గొన్నారు.

# వైకాపా ఉమ్మడి చిత్తూరు జిల్లా బూత్ కమిటీ కార్యదర్శి గా మధు మోహన్ రెడ్డి నియామకం.



శ్రీకాళహస్తి, జులై 15,మనం న్యూస్. వైకాపా ఉమ్మడి చిత్తూరు జిల్లా బూత్ కమిటీ కార్యదర్శి గా మధు మోహన్ రెడ్డి నియామకం అయ్యారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ఐటీ వింగ్ జనరల్ కార్యదర్శి గా శివకుమార్ నియామకం అయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోమాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ని కలిసి సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వయ్యాల కృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షులు మావిళ్ళపల్లి వెంకటేశ్వర్ల నాయుడు,ముని రాజా, అంకయ్య, రంగయ్య, శేఖర్ రెడ్డి,నారాయణ, రామ్ మూర్తి,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైకాపా నేత డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ ఖాన్ జన్మదిన వేడుకలు



కలికిరి జూలై 15 మనం న్యూస్ :వైకాపా నేత మాజీ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ ఖాన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం కలికిరి మండలం మహల్ పట్టణంలోని ఆయన నివాసంలో వైకాపా నాయకులు పీలేరు నియోజకవర్గం ఐటి వింగ్ అధ్యక్షులు మద్దిరాళ్ల మల్లికార్జున, యువనేత వేంపల్లి బావాజి ఆధ్వర్యంలో ఆయనకు పుష్పగుచ్చాలు అందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేండ్లు సంతోషంగా ఆయురారోగ్యాలతో జీవించాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో సురేష్, రిజ్వాన్, సునీల్ రెడ్డి, అజంతుల్లా, మస్తాన్, సాదిక్, జియా, ఆసిఫ్, జాఫర్, హుస్సేన్, జేసీబీ కాలు, ఫైరోజ్ తదితరులు పాల్గొన్నారు

# కొత్తమారికుప్పం గంగ కాలవలోని మృతదేహం వెలికితీత.

### మృతుడు తొట్టంబేడు మండల వాసిగాగుర్తుంచిన పోలీసులు.

సత్యవేడు, జులై 15,మనం న్యూస్. మండలం కొత్తమారికుప్పం గ్రామం వద్ద తెలుగుగంగలో కొట్టుకుపోతున్న మృతదేహాన్ని స్థానిక పోలీసులు మంగళవారం వెలికి తీశారు.సాయి గంగ కాలవ నీటి ప్రవాహంలో కొట్టుకు వచ్చిన మృతదేహం కొత్తమారికుప్పంవద్ద చెట్లు అడ్డుపడడంతో ఆగింది.మృతదేహం స్థానికుల కంటపడడంతో సమాచారాన్ని పోలీసులు అందించారు.ఈ నేపథ్యంలో స్థానిక ఎస్సై రామస్వామి వెంటనే స్పందించి తమ సిబ్బందితో సంఘటనా స్థలం చేరుకుని గంగ కాలవలోని మృతదేహాన్ని వెలికి తీయడం జరిగింది.ఈ క్రమంలో మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు.గంగ కాలువలో బయటపడిన మృతదేహం పురుషుడని వయసు దాదాపు 58 సంవత్సరాలు ఉంటుందని ఈ సందర్భంగా ఎస్ఐ రామస్వామి పేర్కొన్నారు.తొట్టంబేడు మండలం చిన్న సింగమాల గ్రామవాసి మునస్వామిగా గుర్తించినట్టు చెప్పారు.తొట్టంబేడు వద్ద గంగకాలవలో కాళ్లు కడుక్కోడానికే వెళ్లి కాలుజారి నీటి ప్రవాహంలో కొట్టుకు రావడంతో మృతి చెందినట్లు నిర్ధారించారు. పంచనామా అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించామన్నారు.